# సంగారెడ్డిలో ఘోర రోడ్డు ప్రమాదం బస్సును ఢీ కొట్టిన టిప్పర్

మెదక్, జిల్లా ప్రతినిధి - బాలా గౌడ్ (శుభోదయం న్యూస్):

సంగారెడ్డి జిల్లా మిర్జాగూడలో జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాదంలో ముత్తుల సంఖ్య అంతకంతకు పెరుగుతుంది ఇప్పటివరకు అందిన సమాచారం మేరకు 21మంది మరణించారు అందులో 19 నెలల పాప కూడా ఉన్నది తల్లి బిడ్డ మృతదేవాలను బస్సులో నుండి బయటకు తీసి మృతదేవాలను చూసిన వారు కన్నీరు మున్నీరుగా శోకసముద్రంలో ఆ ప్రాంతమంతా ఎక్కడ చూసినా మృతదేవా లే ప్రమాద సమయంలో టిప్పర్ కంకర లోడుతో మిత్తిమీగిన వేగంతో వచ్చి బస్సును ఢీ కొట్టిన సమయంలో బస్సులో ఉన్నవారు చెల్లాచెదురుగా రోడ్డుపై శవాలుగా మారారు ఇకనైనా రోడ్డు రవాణా సంస్థ ఆర్టీవో అధిక లోడుతో వెళ్తున్న తిప్పలను అదుపులోకి తీసుకొని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేశారు ఈ ప్రమాదంలో 21 మంది మరణించడం 15 మంది మొక్క దేవాలయం అధికారులు గుర్తించారు వారి వివరాలు మృతులు. దస్తగిరి బాబా డ్రైవర్ గుర్రాల అబిత యాలాల్ మల్ల గుండ్ల హనుమంతు దౌల్తాబాద్ షేక్ అలీ హుస్సేన్



అబ్బా సూన్ జ ఆన్ తాళియ బేగం ముస్కాన్ సాయి ప్రియ నందిని తనుషా తాండూర్ తారి భాయ్. దన్న వరం తండా. గోవుల గుణమ్మ. కల్పన. బోరబండ హైదరాబాద్ బచ్చన్ నాగమణి. భాను ఏమావంత్. తాళి భాయ్ దన్న వరం తండా

## సిఎం దిష్టిబొమ్మ దహనం చేస్తున్న భాజపా శ్రేణులు

బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):



మూడు రోజుల క్రితం జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి ఆపరేషన్ సిందూర్ పైన భారత సైన్యం నీ అవమానించే విధంగా ఒక వర్గానికి మద్దతుగా మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేశారు రేవంత్ రెడ్డి బేశరత్తుగా దేశ సైన్యానికి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఈరోజు భారతీయ జనతా పార్టీ బీర్కూరు మండలలో ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతరం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి బీర్కూరు మండల అధ్యక్షులు నాగేళ్ల సాయికిరణ్ మండల ప్రధాన కార్యదర్శిలు మల్లెల యోగేశ్వర్ బొంతల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు చేపూరి హనుమాన్లు ,నూకల రాము ,వడ్ల బసవరాజ్ యువమోర్చా అధ్యక్షులు కొట్టే వినీష్ బిజెపి సీనియర్ నాయకులు బీరుగొండ ,పండరి, బిజెపి కార్యకర్తలు, ప్రవీణ్,చైనాపురం బసవరాజ్,అవారి శంకర్, పాల్గొన్నారు.

## ఫీజు రీయంబర్స్ మెంట్ పై ప్రభుత్వం తక్షణమే స్పందించాలి

**టీజేఎస్,బీసీ విద్యార్థి సంఘం.**

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్(శుభోదయం న్యూస్):



జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు కుంబాలక్ష్మణ్ యాదవ్,నీల నాగరాజు లు మాట్లాడుతూ ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల కళాశాలల యాజమాన్యాలు నిరవధిక బంద్ ని పాటించడం శోచనీయం. ప్రభుత్వం కళాశాలల యాజమాన్యాలతో ఫలవంతమైన చర్చలు జరిపి సమస్యను పరిష్కరించి బంద్ని నిలిపివేసి తరగతులు ప్రారంబించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ బంద్ వల్ల బడుగు బలహీన వర్గాల విద్యార్థులే ఎక్కువ నష్టపోయే ప్రమాదం ఉందని బీసీ ఎస్సీ ఎస్టీ,మైనార్టీ విద్యార్థులే ఎక్కువగా నష్టపోతూ, తీవ్రఆందోళన చెందుతున్నార న్నారు.ఈ విద్యా సంవత్సరంలో సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం అయ్యే సమయంలో బంద్ని పాటించడం వల్ల విద్యార్థులు అయోమయానికి గురవుతున్నారని అన్నారు.దాదాపు 8వేల కోట్ల బకాయిలు పెండింగు లో ఉండడం గతంలో ప్రభుత్వం తో జరిగిన చర్చల్లో యాజమాన్యాలకి ఇచ్చిన మాట ప్రకారం పెండింగ్ ఫీజులు చెల్లించకపోవడం వల్ల కాలేజీలు బంద్ పాటించడం,ప్రభుత్వం స్పందించకపోవడంతో అంతిమంగా నష్టపోయేది విద్యార్థులేనని అన్నారు. ప్రభుత్వం కళాశాలల యాజమాన్యాలు సామరస్యం గా చర్చలు జరిపి సమస్యని జటిలం కాకుండా తరగతులి సక్రమంగా జరిగి విద్యార్థుల భవిష్యత్తు అంధకారం కాకుండా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో పవన్ రవికాంత్ రాజేందర్ సచిన్, శ్రీధర్,రక్షిత్, మోహన్ వినోద్ రాజు బాను వెంకట్ సాయి,అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ పట్ల కార్యకర్తలకున్న అంకితభావం మరువలేనిది

**- పొదెం**

పినపాక ప్రతినిధి, నవంబర్ 03 (శుభోదయం న్యూస్):



మణుగూరు లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇందిరా భవన్ అనే చారిత్రాత్మక పార్టీ కార్యాలయ భవనం, అన్యాయంగా కబ్జా చేయబడిన తరువాత తిరిగి కాంగ్రెస్ పార్టీ ఆధీనంలోకి రావడం ఒక చారిత్రాత్మక ఘట్టమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ పొదెం వీరయ్య తెలిపారు. ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లుతో కలిసి నియోజకవర్గ శాసనసభ్యులు వారి క్యాంపు కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న సిబిఐటి మున్ విజయ పరంపర

హైదరాబాద్, (శుభోదయం న్యూస్):

గత అక్టోబర్ 24, 25, 26 తేదీలలో హైదరాబాద్‌లోని చైతన్య భారతీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకు చెందిన సిబిఐటి మోడల్ యునైటెడ్ నేషన్స్ (మున్) బృందం ఎమ్ఎల్ఆర్ఐటి మున్ 2025 లో మరోసారి తమ ప్రతిభను అద్భుతంగా ప్రదర్శించారు. ఈ ప్రతిభాత్మక ప్రదర్శనతో సిబిఐటి మున్ బృందం అత్యంత ప్రతిష్టాత్మకమైన బెస్ట్ డెలిగేషన్ అవార్డును కైవసం చేసుకుంది.అక్టోబర్ నెలలో సిబిఐటి మున్ సాధించిన ఇదే మూడవ బెస్ట్ డెలిగేషన్ టైటిల్, ఇది వారి నిరంతర శ్రమ, వ్యూహాత్మక దృక్పథం, మరియు చర్చా నైపుణ్యాలకు నిదర్శనం. పలు కమిటీల్లో పోటీ పడి, మూడు బెస్ట్ డెలిగేషన్ అవార్డులు గెలుచుకోవడంతో పాటు, అనేక పురస్కారాలను కూడా అందుకున్నారు.ఈ అసమాన విజయం సాధించినందుకు ప్రిన్సిపల్ డా. సి.వి. నరసింహులు బృందాన్ని అభినందించారు.




అలాగే బృందానికి సదా మార్గనిర్దేశం చేసిన ఇంగ్లీష్ విభాగాధిపతి మరియు ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డా. షగుఫ్తా పరివీన్ గారికి మరియు మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం నుండి ఫ్యాకల్టీ కో–కోఆర్డినేటర్ డా. రాహుల్ గారిని అభినందించారు.

## కేటీదొడ్డి నూతన ఎస్సైను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

గద్వాల్ జిల్లా, ప్రతినిధి -రమేష్(శుభోదయం న్యూస్):

జోగులాంబ గద్వాల్ నియోజకవర్గంలోని కేటి దొడ్డి మండలానికి శనివారం నూతన ఎస్సై గా పి శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించారు ఈ విషయం తెలుసుకున్నా కేటి దొడ్డి మండల ఎమ్మార్పీఎస్ ఇంచార్జి గువ్వలదిన్నె గువ్వలదిన్నె జంబయ్య మాదిగ సోమవారం మండల పరిధిలోని పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సై పి శ్రీనివాసుల ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నూతన ఎస్సై హామీ ఇస్తూ... మండల పరిధిలోని శాంతి భద్రతల కోసం కృషి చేస్తానని అన్నారు అదే విదంగా ఎమ్మార్పీఎస్ నాయకులకు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటానని చెప్పారు....ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్



సీనియర్ నాయకులు పాగుంట కర్ణప్ప మాదిగ,పెద్ద రెడ్డి మాదిగ,అంపన్న మాదిగ, ఇర్కిచేడు అధ్యక్షులు లక్ష్మన్న మాదిగ, వీరేష్ మాదిగ, నర్సింహ్ మాదిగ, హన్మంతు మాదిగ, మాశప్ప మాదిగ, గోపి మాదిగ పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ లో గెలిచేది ముమ్మాటికీ కాంగ్రెస్ పార్టీనే... కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ





గద్వాల్ జిల్లా, ప్రతినిధి -రమేష్ (శుభోదయం న్యూస్):

రాబోయే వారం రోజులు చాలా కీలకం, మరింత పక్కా ప్లాన్ తో ప్రచారాన్ని ఉధృతం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి,టిపిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం ఈ రోజు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా నవీన్ యాదవ్ గెలుపు కోసం బోరబండ డివిజన్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతు రావు తో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు.. ఈ సందర్భంగా సరితమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను జనంలోకి బలంగా తీసుకెళ్లాలని బీఆర్ఎస్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు..

## కేటి దొడ్డి మండల నూతన ఎస్సై పి శ్రీనివాసులును మర్యాదపూర్వకంగా కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

గద్వాల్ జిల్లా, ప్రతినిధి -రమేష్(శుభోదయం న్యూస్):

జోగులాంబ గద్వాల్ నియోజకవర్గంలోని కేటి దొడ్డి మండలానికి శనివారం నూతన ఎస్సై గా పి శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించారు ఈ విషయం తెలుసుకున్నా కేటి దొడ్డి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోమవారం మండల పరిధిలోని పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సై పి శ్రీనివాసుల ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా నూతన ఎస్సై హామీ ఇస్తూ... మండల పరిధిలోని శాంతి భద్రతల కోసం కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో తిమ్మా రెడ్డి మహానంది రెడ్డి మాజీ ఎంపీటీసీ పద్మా రెడ్డి పాతాళం ఆనంద్ గౌడ్ చాకలి నరేష్ ఎం పద్మా రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.....



## శాంతి భద్రతల పరిరక్షణ 3 నుండి 30వ తేదీ వరకు పోలీసు యాక్ట్ అమల్లో ఉంటుంది

**జిల్లా ఎస్పీ శ్రీ డివి. శ్రీనివాసరావు ఐపీఎస్**

మెదక్, జిల్లా ప్రతినిధి - బాలా గౌడ్ (శుభోదయం న్యూస్):



మెదక్ జిల్లా శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నవంబర్ 3 నుండి 30 వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు తెలిపారు.ఈ సమయంలో పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఏవిధమైన ధర్నాలు, రాస్తారోకోలు నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమని జిల్లా ఎస్పీ తెలిపారు.అలాగే ప్రజల/ ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్టవ్యతిరేక చర్యలు, అశాంతి సృష్టించే ప్రయత్నాలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. శాంతి భద్రతల నిర్వహణలో ఎవరైనా విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఈ విష యంలో పోలీసులు చేపడుతున్న చర్యలకు సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## అక్కన్నపేటలో లీలా గ్రూప్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరానికి అపూర్వ స్పందన

రామాయంపేట(శుభోదయం న్యూస్):



మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయగా గ్రామస్తులు అయనకు హారతి ఇచ్చి శాలువా కప్పి ఘనంగా స్వాగతం పలికారు.ఆనంతరం గ్రామస్తులతో కలిసి వీరాంజనేయ స్వామి దేవాలయాన్ని దర్శించుకోని అక్కడ స్వామివారికి మొక్కుకోని ఉచిత మెగా వైద్య శిబిరానికి గ్రామస్తులు ఆయనను భారీ ర్యాలీగా డప్పు చప్పులతో తీసువెళ్లారు.ఈ సందర్భంగా డాక్టర్ మోహన్ నాయక్ వైద్య శిబిరంలో బీపీ షుగర్ థైరాయిడ్ ఒళ్ళు నొప్పులు కీళ్ల నొప్పులు తదితర వ్యాధిగ్రస్తులకు ఆయన తగిన పరీక్షలు చేసి 800 మంది నుండి 850 వరకు ఉచితంగా మందులను పంపిణి చేశారు.తమ గ్రామంలో మెగా వైద్య శిబిరం నిర్వహించి నిరుపేద రోగులకు అన్ని రకాల పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేసినందుకు ఆయన కుటుంబాన్ని,ఆయనను దేవుడు నిండు నూరేళ్లు చల్లగా చూడాలని గ్రామస్తులు దీవించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

రామాయంపేట(శుభోదయం న్యూస్):



మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల తహసిల్దార్ రజనీకుమారి మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ వారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి భూ,భారతికి సంబంధించిన ఒకటి దరఖాస్తు వచ్చిందన్నారు.ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందజేయవచ్చన్నారు.ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే సమస్యలను పరిష్కారం చేస్తామన్నా రు.ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

